క్లుప్తంగా

భైరవస్వామికి పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వినోద్

కోటపల్లి: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని పార్‌పల్లి సమీపంలోని భైరవస్వామిని బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ సంతోశ్, కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్‌అలీ, మాజీ సర్పంచ్ గాలిమధు ఉన్నారు.

హైదరాబాద్‌కు బస్సు నడపాలి



ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చెన్నూర్: చెన్నూర్ నుంచి హైదరాబాద్‌కు ఉదయం 5 గంటలకు బస్సు నడపాలని బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు రాజమల్లగౌడ్ కోరారు. శుక్రవారం మంచిర్యాల ఆర్టీసీ డీఎం రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూర్ నుంచి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి, డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించాలని సూచించారని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల సుధాకర్‌రెడ్డి, నాయకులు హిమవంతరెడ్డి, సుశీల్‌కుమార్ ఉన్నారు.

'సర్వే అసిస్టెంట్‌గా మార్చాలి'

శ్రీరాంపూర్: ప్రస్తుతం తమ సర్వే మజ్దూర్ డిజిగ్నేషన్ పేరును సర్వే అసిస్టెంట్‌గా మార్చాలని ఉద్యోగులు కోరారు. ఈమేరకు శుక్రవారం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్టు గనిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వి.సీతారామయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. కంపెనీలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత, అర్హత సాధించి ఈ వృత్తిలోకి అడుగుపెట్టామని తెలిపారు. సర్వే మజ్దూర్ బదులు సర్వే అసిస్టెంట్‌గా డిజిగ్నేషన్‌గా పేరు మార్చాలని కోరగా, దీనిపై యాజమాన్యంతో చర్చిస్తామని సీతారామయ్య తెలిపారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

చెన్నూర్: మున్సిపాలిటీలో శుక్రవారం డ్రైడే సందర్భంగా వార్డుల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ డెంగీతో పాటు విషజ్వరాలు ప్రబలకుండా సిబ్బందితో మురుగుకాల్వలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించామని తెలిపారు. కాలనీల్లో నిల్వ ఉన్న నీటిని తొలిగింపజేశామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు నసీమాఆరీఫ్, మేడ స్రవంతి, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

గ్యాస్ సరఫరాను మెరుగుపర్చాలి

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికులకు కంపెనీ సరఫరా చేసే భారత్ గ్యాస్ సరఫరాను మెరుగుపర్చాలని హెచ్ఎమ్మెస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య ఓ ప్రకటనలో యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గ్యాస్ సరఫరా సక్రమంగా ఉండటం లేదని, సమయానికి రావడం లేదని, దీంతో కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. సూపర్ బజార్స్ డీఎం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

కాకోను దర్శించుకున్న బొజ్జు యువసైన్యం

దండేపల్లి: మండలంలోని గుడిరేవు గోదావరి ఒడ్డున గల శ్రీపద్మల్‌పురి కాకో ఆలయాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ యువసైన్యం బృంద సభ్యులు, శుక్రవారం సందర్శించుకున్నారు. ఆలయాన్ని ఇటీవల ఎమ్మెల్యే దర్శించుకున్న, సందర్భంలో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తానని చెప్పిన మార్బుల్ పనులను సభ్యులు పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యులు మోహన్‌రావు, కొత్తగూడ మాజీ సర్పంచ్ రాహుల్, యువ సైన్యం సభ్యులు నగేశ్, సుధాకర్, నందు, అక్షయ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సలావుద్దీన్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జైపూర్: విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని రెండో ఎస్సై నాగరాజు తెలిపారు. స్థానిక గురుకులంలో విద్యార్థులకు శుక్రవారం మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, ఏఎస్సై బాలయ్య, సిబ్బంది ఉన్నారు.



బెల్లంపల్లి: వ్రతంలో పాల్గొన్న మహిళలు



దండేపల్లిలో వరలక్ష్మీ పూజల్లో మహిళలు



జన్నారం: రోటిగూడలో..

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

శ్రావణ శుక్రవారం సందర్భంగా జిల్లావ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఆలయాలు, ఇళ్లలో మహిళలు సామూహిక వ్రతంలో పాల్గొని నోముకున్నారు. ఒకరికొకరు పసుపు, కుంకుమలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. బెల్లంపల్లిలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో, జన్నారం, భీమారం, రామకృష్ణాపూర్, దండేపల్లిలో మహిళలు వ్రతాన్ని నోముకున్నారు. వరలక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు చేసి సల్లంగా చూడాలని వేడుకున్నారు. పాత కేకే-1 సీఎస్పీ వద్ద గల దుర్గా భవానీ ఆలయంలో సుమారు 40 వేల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. - సాక్షి, నెట్‌వర్క్



మందమర్రిరూరల్: కరెన్సీతో అమ్మవారి అలంకరణ



వ్రతంలో పాల్గొన్న మహిళలు



భీమారంలో పాల్గొన్న మహిళలు

20న బీసీ జేఏసీ రౌండ్‌టేబుల్ సమావేశం

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో బీసీ భవన్‌లో ఈనెల 20న బీసీ జేఏసీ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. బీసీ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన హామీలు, బీసీ జనగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి నేటికి నోచుకోలేదన్నారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపడుతామన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీలు, కుల సంఘాలు, రాజకీయ నాయకులు హాజరుకావాలని కోరారు. సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు మనోహర్, శ్రీనివాస్, రాజ్‌కిరణ్, మధుసూదన్‌రావు, కొండయ్య, మల్లయ్య, సతీశ్, చంద్రకాంత్, భీంసేన్, పాషా, రాజేశ్, వెంకటేశ్, శ్రీపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

రేపు మైనింగ్ స్టాఫ్ సమావేశం

కాసిపేట: మందమర్రిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం మైనింగ్ స్టాఫ్ బెల్లంపల్లి రీజియన్ సదస్సు, జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. కాసిపేట-1 ఇంక్‌లైన్ గనిపై సదస్సు, సమావేశం వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యఅతిథులుగా ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, మిర్యాల రంగయ్య, మైనింగ్‌స్టాఫ్ నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. బెల్లంపల్లి రీజియన్‌లోని మైన్స్, డిపార్టుమెంట్, ఓసీలో పనిచేస్తున్న మైనింగ్‌స్టాఫ్ హాజరుకావాలని కోరారు. ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్, మైనింగ్‌స్టాఫ్ రీజియన్ నాయకులు వంగరి రాజేశ్వర్‌రావు, గోపతి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, సుభాశ్, నాగేశ్వర్ నాయక్, శ్రీహరి తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

పాతమంచిర్యాల: ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా కొత్త వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గంప శ్రీనివాస్, పరిశీలకుడు ఐత రత్నాకర్ తెలిపారు. లక్సెట్టిపేటకు చెందిన కొత్త వెంకటేశ్వర్లు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయనే ఎన్నికైనట్లు ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్మాస్ కాంతయ్య, కార్యదర్శి ముక్తా శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు కొత్త రాజేశం, మాజీ అధ్యక్షులు రేణిగుంట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, వైకుంఠం రాజమౌళి, ప్రభాకర్, కౌెట్టి వంశీకృష్ణ, రాష్ట్ర జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికచేయూత

తాండూర్: బెల్లంపల్లి రైల్వే ఉద్యోగులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకుని మండలంలోని సేవాజ్యోతి శరణాలయంలోని చిన్నారులకు శుక్రవారం పండ్లు పంపిణీ చేసి రూ.10 వేల నగదును నిర్వాహకులకు అందించారు. నిర్వాహకులు గజ్జెల్లి శ్రీదేవి మల్లేశం, రైల్వే ఉద్యోగులు సాయికుమార్, రమేశ్, సురేశ్, మీనా తదితరులు పాల్గొన్నారు.

నియామకం

దండేపల్లి: దండేపల్లి సత్యసాయి భజన మండలి సేవాదళ్ సమన్వయ కర్తగా పసుపునూటి సత్యం, సహాయ సమన్వయకర్తగా తాళ్ల కుమారస్వామి నియమితులయ్యారు. ఈమేరకు లక్సెట్టిపేట జోనల్ కోఆర్డినేటర్ గంప రవీందర్, సమితి కన్వీనర్ రమేశ్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్సీ కోదండరామ్‌కు సన్మానం



సన్మానిస్తున్న అశోక్‌యాదవ్

భీమారం: ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరామ్‌ను గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్‌యాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం జోగాపూర్‌కు చెందిన కోదండరామ్ రాష్ట్రం ఏర్పడ్డాక ఆలస్యంగా ఈ పదవి వరించిందని అశోక్‌యాదవ్ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడం అభినందనీయమన్నారు. సంఘం వనపర్తి, భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు మధు, రమేశ్ ఉన్నారు.



స్వీట్ తినిపిస్తున్న నాయకులు

టీజేఎస్ సంబరాలు

పాతమంచిర్యాల: టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శుక్రవారం సంబురాలు జరుపుకొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.బాబన్న ఆధ్వర్యంలో నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, విద్యార్థి విభాగం నాయకుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ లక్ష్యం

చెన్నూర్: ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ లక్ష్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టె శంకర్ అన్నారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్టీయూ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీకి సంబంధం లేకుండా ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 76 వేల సభ్యత్వం ఉన్న పీఆర్టీయూ ముందుకు సాగుతుందన్నారు. సీపీఎస్ రద్దు పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలన్నారు. ఉమ్మడి సర్వీసు రూల్స్, కేజీబీవీలో సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలన్నారు.

మండల కార్యవర్గం

పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జోడు మధు, ప్రధాన కార్యదర్శిగా నాగవల్లి వెంకటస్వామి, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా వొల్లాల శ్యాంసుందర్, మహిళా ఉపాధ్యక్షురాలుగా సుష్మ, కార్యదర్శిగా దేవరాజ్, సుశాంత్ ఎన్నికయ్యారు. బిల్లా తిరుపతయ్య ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు.



నియామకపత్రం అందజేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా రాజమౌళి



రాజమౌళి

జన్నారం: పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా కట్ట రాజమౌళి ఐదో సారి ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. ఈ మే రకు జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి శుక్రవారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా నగూరి సత్యనారాయణ రెండోసారి ఎన్నికయ్యారు. అసోసియేటెడ్ అధ్యక్షులుగా మామిడి నర్సయ్య, ఎర్ర ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా విజయకుమార్, సాధన నర్సయ్య, కిషన్‌రావు, కార్యదర్శులుగా శ్రీదేవి, సరళ, సుధాకర్ ఎన్నికయ్యారు.

'హామీలు నెరవేర్చని సీఎం రాజీనామా చేయాలి'

జన్నారం: ఆరు గ్యారంటీ హామీలు నెరవేర్చని సీఎం రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మల విజయ ధర్మా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని చెప్పినా సీఎం ప్రస్తుతం మూడు హామీలతో సరిపెట్టుకున్నారని విమర్శించారు. రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలో ఇప్పటికి జమ కాలేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ జాబితా విడుదల చేయలేదన్నారు. సీఎం వంద రోజుల్లో ఆరు గ్యారంటీల హామీలు చేయకుండా మాజీ మంత్రి హరీశ్‌రావుని రాజీనామా చేయాలని కోరడం విడ్డూరమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్, నాయకులు శ్రీనివాసగౌడ్, సృజన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాలు పెంచాలి

కాసిపేట: గనుల్లో రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలు పెంచాలని మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. మందమర్రి ఏరియా కాసిపేట -1 ఇంక్‌లైన్ గనిని శుక్రవారం ఆయన సందర్శించారు. మొదటిసారి గనికి వచ్చిన జీఎంకు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం గని కార్యాలయంలో వివిధ మ్యాప్‌లు, ప్లాన్‌లను పరిశీలించారు. ఉత్పత్తి మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. ఏఎస్ఓ రవీందర్, బెల్లంపల్లి బ్రాంచి సెక్రెటరీ మల్లేశ్, గ్రూపు ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ భూశంకరయ్య, రక్షణా ధికారి సునీల్, ఏరియా ఇంజినీర్ వెంకటరమణ, అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

జన్నారంలో భారీ వర్షం



జన్నారం: జన్నారంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. డ్రైనేజీ పొంగి పొర్లాయి. వరదలతో లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ముందు వరద నీరు పారింది. సబ్‌స్టేషన్ చుట్టూ వరద నీరు చేరింది. కార్యాలయం ఎదుట మోకాళ్ల వరకు నీరు చేరి ఇబ్బంది కరంగా మారింది. సబ్‌స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



పాతమంచిర్యాల: లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, నాయకులు

పాతమంచిర్యాల: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో లబ్ధిదారులకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కోసం మూడేళ్లలో మంచిర్యాలలో కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రి నిర్మాణం చేపడుతామన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.24 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. దండేపల్లి, హాజీపూర్ మండలాలు, జిల్లా కేంద్రంలోని సాయికుంటలో రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని, మంచిర్యాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉన్న ప్రతి మహిళలకు ప్రభుత్వం ఏటా అందించే రూ.12 వేలను దసరా వరకు అందజేస్తామన్నారు.

దండేపల్లి: ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. మేదరిపేటలోని భారతీ తీర్థ ఫంక్షన్ హాల్‌లో మండలానికి చెందిన 240 మంది లబ్ధిదారులకు శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో కొత్తగా రేషన్ కార్డులు అందిస్తామని చెప్పారు. దండేపల్లి మండలానికి మూడు సాగునీటి లిఫ్టులతో పాటు, రైస్‌మిల్లులు ఏర్పాటు చేస్తామని, వీటి నిర్వహణ మహిళలకు అప్పగిస్తామన్నారు. రాష్ట్ర గిరిజన సహకార చైర్మన్ కోట్నాక తిరుపతి, లక్సెట్టిపేట వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచంద్, తహసీల్దార్ సంధ్యారాణి, ఆర్ఐ భూమన్న, ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్, శకుంతల, కాంతరావు, జెడ్పీ మాజీ వైస్‌చైర్‌పర్సన్ ప్రవీణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సతీశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ వైస్ ఎంపీపీ రాజేందర్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నిలుపుతానని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. హాజీపూర్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం 90 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా వరకు ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు అందేలా చూస్తామన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండే, నాయబ్ తహసీల్దార్ హరిత, గిర్దావర్ మంగ పాల్గొన్నారు.

బంద్ సంపూర్ణం



చెన్నూర్‌లో మూసి ఉన్న వ్యాపార దుకాణాలు

చెన్నూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్చిన పట్టణ బంద్ విజయవంతమైంది. వ్యాపార, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించగా కారు డ్రైవర్స్ అసోసియేషన్ మద్దతు పలికారు. జలాల్ పెట్రోల్ బంక్ నుంచి పట్టణ ప్రధానవీధుల్లో కార్లతో ర్యాలీ తీశారు. వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, బీజేపీ పెద్దపల్లి కన్వీనర్ వెంకటేశ్వర్‌గౌడ్, జాడి తిరుపతి, నూక శ్రీనివాస్, కొండపాక చారి, తుమ్మ శ్రీపాల్, శివకృష్ణ, కారు అసోసియేషన్ నాయకులు సిరాజొద్దీన్, తిరుపతి, రత్న లక్ష్మీనారాయణరెడ్డి, మధుకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నెన్నెల: మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బంద్ నిర్వహించారు. దుకాణాలు, వ్యాపార, వాణిజ్య విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పార్టీలకతీతంగా నాయకులు, గ్రామపెద్దలు యువకులు ఈ బంద్‌లో పాల్గొన్నారు.

భీమిని: బంద్ సందర్భంగా భీమినిలో హిందూ సంఘాల నాయకులు ర్యాలీ చేపట్టారు. హిందూ సంఘాల నాయకులు పోతురాజుల రమేశ్, సతీశ్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు మత్తడి పరిశీలన

పాతమంచిర్యాల: పట్టణంలోని రాముని చెరువు మత్తడిని ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం అప్పటి మున్సిపల్ కమిషనర్ చెరువు మత్తడిని అకారణంగా కూల్చివేశాడన్నారు. ఈ విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా మత్తడిని నిర్మించాలని మున్సిపాలిటీని ఆదేశించిందన్నారు. అధికారులు మత్తడి నిర్మాణం చేశారన్నారు. దీనికి ఖర్చయిన రూ.2లక్షలను అప్పటి మున్సిపల్ కమిషనర్ నుంచి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛంద పౌరసేవా సంస్థ అధ్యక్షుడు కనుకుట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రావు, ఉపాధ్యక్షుడు నాగేంద్రప్రసాద్, సభ్యులు శ్రీనివాస్, కై లాసం, తిరుపతి, సోమ రాములు పాల్గొన్నారు.

ఇంటి అద్దె చెల్లించాలని ధర్నా

మందమర్రిరూరల్: కేకే-ఓసీలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు క్వార్టర్ సౌకర్యం లేకపోవడంతో మున్సిపాలిటీలో ఇంటి అద్దె చెల్లించాలని డిమాండ్ చేస్తూ జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం జీఎం దేవేందర్‌కు వినతిపత్రం అందించారు. సీఐటీయూ, ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, బీఎంఎస్ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సన్మానం

జన్నారం: స్థానిక జయరాణి పాఠశాలలో ఆరో తరగతి వరకు చదివి ప్రస్తుతం పంచాయతీరాజ్ శాఖలో ఏఈఈగా ఉద్యోగం సాధించిన ప్రవళికను పాఠశాల యాజమాన్యం శుక్రవారం సన్మానించింది. హెచ్ఎం మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల మల్లారెడ్డి, మున్నారాజా సిసోడియా, అశోక్ వర్ధన్, తుల మధుసూదన్, విజయ్‌కుమార్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

• జిల్లా కేంద్రంలోని లయన్స్‌క్లబ్‌లో వాజ్‌పేయి చిత్రపటం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మంచిర్యాల శాఖ అధ్యక్షుడు బాల్‌మోహన్, కార్యదర్శి చంద్రమౌళి, సీనియర్ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, వినయ్‌కుమార్, ఆనంద్, సుగుణాకర్‌రెడ్డి, నాగేందర్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

మందమర్రిరూరల్: కోల్‌కతాలోని పీజీ వైద్య విద్యార్థినిపై లైంగికదాడి, హత్యకు నిరసనగా మందమర్రిలోని మార్కెట్ ఏరియాలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తులతో ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. నాయకులు మాయ రమేశ్, సుధాకర్, సురేశ్‌కుమార్, శ్రీనివాస్, కిరణ్, సతీశ్, మహేందర్, బాల విఘ్నేష్, వినయ్, ఉదయ్, రాకేశ్, మురళీ, రాము తదితరులు ఉన్నారు.

ఏఈవోల బదిలీ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): కర్ణమామిడి ఏఈవో కనకరాజు మందమర్రికి, గుడిపేట ఏఈవో శ్రీనిక లక్సెట్టిపేటకు శుక్రవారం బదిలీ అయ్యారు. వీరి స్థానంలో మందమర్రి నుంచి తిరుపతి కర్ణమామిడికి, లక్సెట్టిపేట నుంచి ప్రసన్న గుడిపేట ఏఈవోగా నియామకమయ్యారు.